3. మనస్సునందు కోపము
వేమాఱు పుట్టునప్పుడు
నా కన్ను లెఱ్ఱc జేయక
నే నోర్చు కొనవచ్చును.
4. నే తిన్నగాను నడ్చుచు
ఇల్లంత వెలిcగించుచు
నా యేసుకై యుల్లాసముc
బుట్టింపవచ్చు నెప్పుడు
5. నే నెంత చిన్న పిల్లను
నా కుండు చిన్న బాధకు
నే తాలి ప్రేమ స్తోత్రము
లర్పించుచుండcగలను.

–సెసిల్ ఫ్రాన్సెస్ అలెగ్జాండర్

అను : బార్నర్డ్ లూకాస్

## 557 *Jesus bids us shine*

1. “ప్రకాశించుడి” యను నాజ్ఞను
ప్రభువైన యేసు మన కిచ్చెను
ప్రేమ యను దివ్వె వెలిcగింతుము
నీవు నీ యింటన్ నేను నా
యింటన్
2. “ప్రకాశించుcడి” యను నాజ్ఞను
ప్రభువైన యేసు మన కిచ్చెను
దురితాంధకారమున్ హరింతము
నీవు నీ యింటన్ నేను నా
యింటన్
3. “ప్రకాశించుcడి” యనునాజ్ఞను
ప్రభువైన యేసు మన కిచ్చెను
భక్తి యను దివ్వె వెలిcగింతము
నీవు నీ యింటన్ నే నా
యింటన్.

–ఎమిలి హంటింగ్‌టవ్ మిల్లర్

అను : బార్నర్డ్ లూకాస్

## 558 *Jesus loves me, this I know*

1. యేసు నన్ను c ప్రేమించి
దాసు నన్ను c బిల్చెను
ఈ సత్యంబు బైబిలు
తేటగాను దెల్పెను.
॥ యేసు ప్రేమించును
దాసుల నందఱిన్
ఆ స్వామి వేదమే
ఈ సత్య మిచ్చెను ॥
2. బాలురమౌ మమ్మును
బాగుగాc ప్రేమించును
శక్తిలేనివారము
బలవంతుc డేసుcడు.
3. బుద్ధిలేని వారికిc
తాను బోధపర్చును
శుద్ధిలేని వారిని
శుద్ధిc జేసి బ్రోచును.

– అన్న బార్ట్‌లెట్ వార్నర్

అను : జేకబ్ చేంబర్లేన్



# విశేష సమయములు

## వివాహము

## 559 మంగళార్చన

రా –ముఖారి (చాయ : కానా పురంబులో) తా–కురురుఝంపె

మంగళము క్రీస్తునకు – మహిత శుభవార్తునకు – మంగళము త్రిత్వస – మాన్వితునకు = మంగళము దూత జన – మకుట మగు ప్రభువునకు – మంగళము వేదాంత – మాన్యునకును – జయ మంగళము – సదా శుభ మంగళము ॥జయ॥

1. కానాకుc జనుదెంచి – కల్యాణమును మహిమ – గా నొనరప్పను నీరు – గాంచి ద్రాక్షా = పానముగ మార్చి నీ – ప్రథమాద్భుత ప్రతిష్ఠ – భూనుతుcడ తెల్పితివి – మానితముగా ॥జయ॥

2. నీకు సంఘమునకు – నిత్యమైన వివా – హైకత్వమునకుc దగు – నెచ్చరికగాc = గైకొనెడి నీ సేవక వరుల పరిణయము నీ కరుణచే ధరను నిముడుగాక ॥జయ॥

3. ప్రేమానుబంధమునc – బెనగి యీ దంపతులు – వేమారు నీ మహిమ – వెదకి భువిని = కామాదులను గెల్చి – కైవల్య పురమునకు – క్షేమ మగు కృపనిచ్చి – చేరనిమ్ము ॥జయ॥

4. ఆదికాలము నాఁబ్ర – హాము శారా లెంతో – నీ దయలో బ్రతికి యిల – నెగడినట్టు = ఈ దీన దంపతులు – గాదిలిచే బ్రతుకుటకు – నీ దయారసమొస గు – మక్షయుండా ॥జయ॥

5. సంతానము గాంచి – సద్భక్తిలో బుద్ధి – మంతులై క్రైస్తవ – మతము నందు = అంత్యపర్యంతంబు – నణుcకువగc బెంచ నా – ద్యంత రహితుండ స– హాయ మిమ్ము ॥జయ॥